విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 21, ఏప్రిల్ 2024

# మౌలిక వసతుల కల్పన దిశగా పనిచేస్తాం

**- సీపీఐ అనంత్ అర్బన్ అభ్యర్థి సి.జాఫర్**

అనంతపురంలో ప్రచారం చేస్తున్న జాఫర్

**విశాలాంధ్ర–అనంతపురం వైద్యం:** అనంత పూర్ పట్టణంలో మౌలిక వసతులు కల్పించే దిశగా పనిచేస్తామని సీపీఐ అనంత అర్బన్ అభ్యర్థి సి. జాఫర్ పేర్కొన్నారు. అనంతపురం అర్బన్ అసెంబ్లీ కాంగ్రెస్ సిపిఎం ఇండియా కూటమి బలపరిచిన సీపీఐ అభ్యర్థి శనివారం అనంతపురం నగరంలో పాతఊరు 8 వ వార్డ్ రాణి నగర్ వినాయక నగర్ ప్రాంతాలలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రచారంలో భాగంగా అక్కడ ఉన్న ప్రజలతో వారి సమస్యలను అడిగి తెలుసుకుని సమస్యలను పరిష్కారం చేసే దిశగా అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... డంపింగ్ యార్డ్ తరలింపుకు కృషి చేస్తానన్నారు. మునిసిపాలిటీ లో పని చేస్తున్నటువంటి కార్మికుల సమస్యల పరిష్కరించ డమే మొదటి ప్రాధాన్యత అన్నారు. గత ప్రభుత్వాలు ఆశ, అంగన్వాడీ కార్యకర్తలకు అన్యాయం చేశా రన్నారు. వీరి సమస్యలను పరిష్కరించడమే ఇండియా కూటమి లక్ష్యమని పేర్కొన్నారు. అనంత అర్బన్ అభ్యర్థిగా సీపీఐ పార్టీ ఎన్నికల్లో పోటీ చేస్తోందన్నారు. పార్టీని బలపరిచే విధంగా ప్రతి ఒక్కరూ కంకి కొడవలి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి, మల్లికా ర్జున్, కార్యదర్శి వర్గ సభ్యులు రాజారెడ్డి నగర కార్య దర్శి శ్రీరాములు, సిపిఎం నగర కార్యదర్శి రామ్ రెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కేశవరెడ్డి కత్తి నారాయణస్వామి, లింగమయ్య, సంతోష్,సిపిఐ నగర సహాయ కార్యదర్శి అల్లిపిర, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి, ఇన్ షాప్ నగర కార్య దర్శిలు చాంద్ భాషా, ఖాజా హుస్సేన్, సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు గాదిలింగప్ప, సుందర్రాజు నారాయణస్వామి, ప్రసాద్, శ్రీనివాస్, మున్నాఫ్, రాజు, మహిళా సమైక్య జిల్లా నాయకులు జయలక్ష్మి, జానకి, మైనార్టీ నాయకులు ప్రజాసంఘాల నాయ కులు హాజరయ్యారు. ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి మోహన్ కృష్ణ, జిల్లా సహాయ కార్యదర్శి రాము, రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి ధనుంజయ, నగర్ అధ్యక్షులు శ్రీనివాస్, మైనార్టీ సీపీఐ మహిళా ప్రజ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ప్రచార ఖర్చులపై నిరంతర నిఘా

**హిందూపురం పార్లమెంటరీ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు.. శ్రీ అమిత కుమార్.**

**విశాలాంధ్ర–పుట్టపర్తి:** ఎన్నికల ప్రచారానికి వ్యయ పరిమితికి మించి వెచ్చించే అవకాశం ఉన్న ఆయా అభ్యర్థుల ఖర్చులపై నిరంతర నిఘా ఉంచాలని హిందూపురం పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించినఎన్నికల వ్యయ పరిశీలకులు శ్రీ అమిత కుమార్ పేర్కొన్నారు. శనివారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లాలో వివిధ రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ఎన్నికల ఖర్చుల పర్యవేక్షణ, అలాగే సాధారణ ఎన్నికల సన్నద్ధత పై నోడల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి, ధర్మవరం, కదిరి నియోజకవర్గం వ్యయ పరిశీలకులురిథమ్ భజ్వా , జిల్లా కలెక్టర్ పి .అరుణ్ బాబు, ఎస్పీ మాధవరెడ్డి, డిఆర్ఓ కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.హిందూపురం పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించినఎన్నికల వ్యయ పరిశీలకులు శ్రీ అమిత కుమార్ మాట్లాడుతూ ఓటర్లకు లంచం ఇచ్చే ప్రయత్నంలో నగదు, బహుమతుల పంపిణీపై సీ- విజిల్ లాంటి అప్లికేషన్ల ద్వారా ఫిర్యాదు దాఖలు చేసేలా ప్రజలను ప్రోత్సహించాలని కోరారు.

కలెక్టర్ పి.అరుణ్ బాబు మాట్లాడుతూ తొలుత ఎన్నికల పరిశీలకునికి జిల్లాలోని వ్యయ పర్యవేక్షణ బృందాల పనితీరు గురించి వివరించారు. ఫ్లయింగ్ స్క్వాడ్లు, స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలు, జిల్లా ఎన్నికల నియంత్రణ కేంద్రం (కంట్రోల్ రూమ్), రాజకీయ ప్రచారానికి సంబంధించిన అనుమతుల వివరాలు, జిల్లా ఎన్నికల నిర్వహణ ప్రణాళిక కార్యకలాపాలు, ఎన్నికల సంబంధిత ఇతర అంశాలపై వివరించారు.జిల్లా ఎస్పీ మాధవరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల కోసం చేసిన భద్రత ఏర్పాట్లను వివరించారు. కర్ణాటక సరిహద్దుగా ఏర్పాటు చేసిన చెక్ పోస్టులను గురించి, వాటి పనితీరు, సిబ్బంది గురించి వివరించి ఇప్పటి వరకూ సీజ్ చేసిన నగదు, మద్యం, బంగారం, వంటి వాటి వివరాలు, నమోదు చేసిన ఎఫ్.ఐ.ఆర్ ల గురించి తెలిపారు.పార్లమెంటు నియోజకవర్గంలోని అన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ఖర్చుల పర్యవేక్షణ, అలాగే ఎన్నికల ప్రచారాన్ని తనిఖీ చేయడానికి ఇప్పటికే బృందాలు క్షేత్ర స్థాయిలో పని చేస్తున్న తీరును వ్యయ పరిశీలకులు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు చేసిన ఏర్పాట్లు, సన్నద్ధత పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు.

## ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

**విశాలాంధ్ర–డి.హీరేహాళ్ :** మండల కేంద్రంలో శనివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను ఘనంగా టిడిపి శ్రేణులు జరుపుకున్నారు. ఈ సందర్భంగా తెదేపా శ్రేణులు కేక్కట్చేసి మిటాయిలు పంచిపెట్టుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం గాడిలో పడాలంటే చంద్రబాబు సారధ్యమే ఏకైకశరణ్య మార్గమన్నారు. జాబు రావా లంటే బాబు రావాలని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్లు వంటి సూపర్ సిక్స్ పథకాలతో రాష్ట్ర భవిష్యత్తు బంగారు బాటలుగా రూపుదిద్దు కుంటుందని పేర్కొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్, హెూం ఓటింగ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**విశాలాంధ్ర– అనంతపురం వైద్యం:**

ప్రస్తుతం జరగబోవు పార్లమెంట్, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సాధారణ ఎన్నికల సందర్భంగా అనంతపురం జిల్లాలోని ప్రతి ఒక్క ఓటరు తమ ఓటు హక్కును తప్పని సరిగా వినియోగించుకోవాలని జిల్లా కల క్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలి పారు. ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకొనేందుకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేశా మన్నారు. 85 సంవత్సరాలు నిండిన సీనియర్ సిటిజన్లు, దివ్యాం గులు, సర్వీసు ఓటర్లు, ఎన్నికల విధుల్లో పాల్గొనే పోలింగు సిబ్బంది, పోలీస్ సిబ్బంది, ఎన్నికల విధులకు హాజరయ్యే డ్రైవర్లు, కండక్టర్లు, క్లీనర్లు, అత్యవసర సేవలం దించు వివిధ శాఖల సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగించు కొనేందుకు పోస్టల్ బ్యాలట్, (సర్వీసు ఓటర్లు) హెూం ఓటింగ్ ద్వారా ప్రత్యేక సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు.

## వడదెబ్బపై అవగాహన అవసరం

**విశాలాంధ్ర–ఉరవకొండ:** వడదెబ్బపై మండలంలోని ఇంద్రా వతి, రాయం పల్లి నెరమెట్లలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తు న్నామని, రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నాగ రంగయ్య తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లా డుతూ వేసవిలో అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నందున ప్రజ లు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల మధ్య ఎండలో తిరగరాదన్నారు. ఎక్కువ సమయం ఎండలో పనిచేయడం వలన శరీరంలో నీరంతా చెమట రూపంలో వెళ్లిపోయి శరీరం నిర్జలీకరణకు గురై అధికజ్వరం తలనొప్పి మగతగా ఉండడం అధిక దాహం వేయడం తూలుతూ నడవడం లాంటి లక్షణాలు ఉంటాయని, వడదెబ్బగా భావించి వెంటనే నీడపాటుకు చేర్చి దుస్తులు వదులు చేసి ఒళ్లంతా తడిగుడ్డతో తుడుస్తూ తాగగలిగితే నీరు లేదా ఓఆర్ఎస్, ద్రావణం తాపి వీలైనంత త్వరగా ఆసుపత్రికి తరలించాలని సూచిం చారు. వేసవిలో బయట తిరిగేటప్పుడు వెంట నీరు తీసుకెళ్లా లని, కాలికి చెప్పులు ధరించాలని, తలకు తెల్లటి టోపీ లేదా రుమాలు ధరించాలన్నారు. కార్యక్రమంలో సిఓ భగవాన్దాం పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి

**కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వై.మధుసూదన్ రెడ్డి**

**విశాలాంధ్ర–ఉరవకొండ:** కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటేనే అభివృద్ధి సాధ్యమని ఉరవ కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వై. మధుసూదన్ రెడ్డి అన్నారు. శనివారం విడపనకల్లు మం డలం పాల్తూరు గ్రామంలో ఆయన ఇంటింటికి వెళ్లి ప్రచారాన్ని నిర్వహించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ఎలాంటి నిధులు విడుదల చేయలేదన్నారు. ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైన సర్పంచులు దిష్టిబొమ్మలుగా మారారని తెలిపారు. పాల్తూరు లాంటి గ్రామాల్లో నిధులు లేకపోవడం వల్ల పారిశుద్ధ్య పనులు కూడా చేపట్టలేని పరిస్థితి నెలకొన్నది అన్నారు. జిబిసి రైతులు కూడా సకాలంలో నీరందక పంటలను తీవ్రంగా నష్టపోవడం జరిగిందన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిస్తే ప్రత్యేకంగా గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారిస్తానని తెలిపారు. దివంగత ముఖ్య మంత్రి రాజశేఖర్ రెడ్డి హంద్రీనీవా కాలువ తీసుకొస్తే ప్రస్తుత పాలకులు ఒక్క ఎకరాకి కూడా సాగునీటిని అందించలేకపోయారన్నారు.హంద్రీనీవా డిస్ట్రిబ్యూటరీ పనులను కూడా పూర్తి చేసి లక్ష ఎకరాలకు సాగునీటిని అందించేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. ప్రస్తుతం మిరప పంట సాగు చేసిన రైతులు ధరలు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని రైతులకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా రైతుల పక్షాన తాను పోరాటం చేస్తానన్నారు. పది సంవత్సరాల పరిపాలనలో ఉన్న తెలుగు దేశం, వైసీపీ పార్టీలు రెండు కూడా విఫలం చెందైన్నారు. రెండు పార్టీలు కూడా బిజెపికి స్నేహపూర్వకంగా కొనసాగుతున్నారని విభజన హామీలను సాధించి రాష్ట్ర అభివృద్ధికి ఎలాంటి కృషి చేయలేదన్నారు. కేంద్రం, రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పేద మధ్యతరగతి ప్రజల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలను అములు చేయనున్నదని తెలిపారు. విభజన హామీలతో పాటు ప్రతి మహిళకు లక్ష రూపాయల నగదు, రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ, రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు ప్రతి సంవత్సరం 2.20 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్య నాలుగు వేల రూపాయల పింఛన్లు వికలాంగులకు 6వేలు అందివ్వడం జరుగుతుందన్నారు. దేశవ్యాప్తంగా కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటు న్నారని తెలిపారు. కాంగ్రెస్ సిపిఐ, సిపిఎం పార్టీల కూటమి అభ్యర్థిగా తనను గెలిపించాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సిపిఐ,సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

## మొదటి సెట్ నామినేషన్ దాఖలు చేసిన వైసీపీ అభ్యర్థి వీరాంజనేయులు

**విశాలాంధ్ర–శింగనమల:** శింగనమల నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం. వీరాంజనేయులు శనివారం మొదటి సెట్ నామినేషన్ దాఖలు చేశారు, వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసిం హయ్య, రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబ శివారెడ్డి, జడ్పీ చైర్పర్సన్ బోయ గిరిజమ్మ, వైసీపీ మండల కన్వీనర్ చిక్కాల బాలకృష్ణ లతో కలసి వీరాంజ నేయులు నామినేషన్ దాఖలు చేశారు,శింగనమల మండల కేంద్రం లోని తహశీల్దార్ కార్యాలయంలో ఎన్నికల అధికారి వెన్నెల శ్రీనుకి నామి నేషన్ పత్రాలు అందజేశారు. 24 తేదీన బుధవారం వైసీపీ కుటుంబ సభ్యులందరి సమక్షంలో, నాయకులు కార్యకర్తల మద్దతుతో భారీ జన సందోహం మధ్య రెండవ సెట్ నామినేషన్ దాఖలు చేయనున్నామన్నారు.

## నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ...

**విశాలాంధ్ర–అనంతపురం వైద్యం:** ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు జిల్లాలోని నామినేషన్ల కేంద్రాల వద్ద పోలీసులు పటిష్ట చర్యలు చేపట్టారు. నామినేషన్ కేంద్రంలోకి వెళ్లొచ్చేందుకు ఎంట్రెన్స్, ఎగ్జిట్ ల కోసం ఆర్ ఓ కార్యాలయం చుట్టూ వంద మీటర్ల పరిధిలో ఏర్పాటు చేసిన పాయింట్లలోని బందోబస్తును ఇన్చార్జి పోలీసు అధికారులు పర్యవేక్షిస్తున్నారు. సదరు పాయింట్ల నుండీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో వెళ్లేందుకు అభ్యర్థితో కలిపి ఐదుగురికి మాత్రమే అనుమతిస్తున్నారు. జిల్లా ఎన్నికల అధికారుల ఉత్తర్వులు ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకున్నారు.

## పేదలను సంపన్నులుగా చేద్దాం

**విశాలాంధ్ర–పామిడి :** గుంతకల్లు నియోజకవర్గ స్థితిగ తులు మారాలన్నా ఐదు ఏళ్ళలో పేదలు సంప న్నులు కావాలన్నా సైకిల్ గుర్తుకు ఓటు వేద్దామని గుమ్మనూరు జయరాంను ఎమ్మెల్యేగా గెలిపించుకుందామని ఆయన కుమారుడు గుమ్మనూరు ఈశ్వర్ పేర్కొన్నారు. శనివారం 3వ.వార్డులో ఎన్నికల ప్రచారంలో భాగంగా గడపగడపకు తిరుగుతూ ఎస్సీ, ఎస్టీ, బిసి, ముస్లిం మైనార్టీలందరూ స్వేచ్ఛగా స్వతంత్రంగా సార్వభౌమ త్వంగా జీవించాలంటే గుమ్మనూరు జయరాంను గెలిపించుకోవల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18ఏళ్ళు నిండిన స్త్రీ ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ.1,500 తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంతమందికి ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15,000 చొప్పున దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి 3గ్యాస్ సిలండర్లను ఉచితంగా సరఫరా చేస్తామన్నారు. మహిళలకు టికెట్ లేకుండా ఉచిత బస్సు సౌకర్యం,అన్నదాత పథకం కింద ప్రతి రైతుకు 20 వేల ఆర్థిక సహాయాన్ని అందిస్తామన్నారు. రాష్ట్రంలో20లక్షల ఉద్యోగాలు, యువగళం నిధి కింద నెలకు రూ.3 వేలు అందిస్తా మన్నారు. కార్యక్రమంలో ప్రభాకర్ చౌదరి, దాసరి లక్ష్యం కాంతమ్మ, ముసలిరెడ్డి, బొల్లు శ్రీనివాసులరెడ్డి,గౌస్ ఫీరా, బొమ్మ మోహన్ కృష్ణ, వడ్డే శివ, డాక్టర్ ఓబులకృష్ణ,రంగస్వామియాదవ పాల్గొన్నారు.

## చంద్రబాబుని కలిసి అర్బన్ అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్

**విశాలాంధ్ర బ్యూరో–అనంతపురం :** అనంత పురం జిల్లా పర్యటనలో ఉన్న టీడీపీ అధినేత చంద్ర బాబు నాయుడుని అనంతపురం అర్బన్ టీడీపీ అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్, కోవెలమూడి నానిలతో కలిశారు. కణేకల్ క్రాస్ వద్ద ఏర్పాటు చేసిన విడిది పాయింట్‌లో చంద్రబాబును కలిసి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. అక్కడ చంద్రబాబు జన్మదిన సందర్భం గా కేక్ కట్ చేశారు. ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీ నారా యణ, దగ్గుపాటి ప్రసాద్‌లకు చంద్రబాబు కేక్ తినిపిం చారు. అనంతరం నియోజకవర్గానికి సంబంధించిన అంశా లపై చంద్రబాబు ఆరా తీశారు. కలుపుకుని పోతూ.. ప్రచా రంలో జోరు పెంచాలని సూచించారు. అనంతపురం అర్బన్‌లోభారీ మెజార్టీతో గెలవబోతున్నామని చెప్పారు.

## జర్నలిస్టులకు మేనిఫెస్టో ప్రకటించాలి

**మాజీ సీఎంకు వినతిపత్రం సమర్పించిన ఏపీడబ్ల్యూజే సభ్యులు**

**విశాలాంధ్ర–కణేకల్లు:** కనేకల్ మండలం కనేకల్ క్రాసింగ్ వద్ద తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ని కలిసి ఏపీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మహమ్మద్ అయూఫ్, నియోజకవర్గ అధ్యక్షులు కమలాక్షుడు ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించడం జరిగింది. జర్నలిస్టులకు జీతాలు లేక సరైన ఆరోగ్య ఇన్సూరెన్స్ లేక తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారు. ఎన్నికల్లో జర్నలిస్టుల మేనిఫెస్టో ప్రకటించాలని కోరారు.

## పరిశ్రమలు తెచ్చి అభివృద్ధి చేస్తా...

**విశాలాంధ్ర–కళ్యాణదుర్గం:** మండలంలోని మల్లిపల్లి, కళ్యాణదుర్గం మున్సిపాలిటీ లోని పలు వార్డుల్లో శనివారం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు ప్రచారాన్ని నిర్వహించారు. మల్లిపల్లిలో ఎద్దుల బండి ఎక్కి రోడ్ షో నిర్వహించారు అమిలినేని మాట్లాడుతూ పరిశ్రమలు తెచ్చి కళ్యాణదుర్గం ప్రాంతాన్ని అభివృద్ధి చేయడా నికి మాత్రమే ఇక్కడకు వచ్చాను తప్ప అవినీతి చేసి సంపాదించడానికి రాలేదు.. బీటీపీ కాలువ పూర్తి చేసి నీటిని అందించి ఈ ప్రాంత ప్రజల రుణం తీర్చుకుంటా.. ప్రతి గ్రామానికి తాగు నీరు ఇస్తాం.. అవసరమైన చోట మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తానని తెలిపారు..

## 20 కుటుంబాలు టీడీపీలో చేరిక

**విశాలాంధ్ర–యాడికి :** మండల పరిధిలోని లక్షుంపల్లె, దైవాల మడుగు గ్రామంలో 20 కుటుం బాలు వైసీపీని వీడి శని వారం జేసీ అస్మిత్‌రెడ్డి సమ క్షంలో సుబ్బారెడ్డి, సుధా కర్ నాయుడు, రాజారెడ్డి, రామంజినేయరెడ్డి, సుదర్శన్‌రెడ్డి జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు రవికుమార్‌రెడ్డి, మండల నాయకులు చలమా రెడ్డి ఆధ్వర్యలో టీడీపీ లో చేరారు. వీరికి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో శ్రీనివాసయాదవ్, నాగేష్‌యాదవ్, నాగరాజు యాదవ్, కరుణా కర్ యాదవ్, వెంకట్రాముడు యాదవ్, పెద్ద వెంకటరాముడు యాదవ్, ఎంసి వెంకటరెడ్డి యాదవ్, గోకారి బాబయ్య, దూదేకుల పకీరప్ప, పెద్ద కాశిం, చిన్నకాశిం, బాబయ్య, వై.నాగ మునిరెడ్డి, శివ శంకర్‌రెడ్డి, జగన్నాథరెడ్డి, బాబుమోహన్ రెడ్డి, టా.రంగనాథ, కె.పవన్ కుమార్ రెడ్డి, ఎంబి.సుదర్శన్‌రెడ్డి శాంతిరెడ్డి,నరసింహ ఉన్నారు.

# వైసీపీని వీడి టీడీపీలోకి చేరికలు

**రాయలచెరువు గ్రామంలో 15 కుటుంబాలు..**

**విశాలాంధ్ర–యాడికి :** యాడికి మండలం రాయలచెరువు గ్రామంలో మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, జిల్లా తెలుగు యువత కార్యదర్శి పరిమి చరణ్ ఆధ్వర్యంలో వైసీపీకి చెందిన 15 కుటుంబాల వారు తాడిపత్రి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి జెసి అస్మిత్ రెడ్డి సమక్షంలో టిడిపిలోకి చేరారు. టిడిపిలోకి చేరిన వారిలో ఎం వెంకటేష్ శ్రీనివాసులు వి వెంకటేష్ శివశంకర్ సుధాకర్ శీనా సుశీల అంజి విజయలక్ష్మి నాగవేణి రామాంజనేయులు బి వెంకటేష్ సరస్వతి మహబూబ్ బాషా తదితర కుటుంబాలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా చేరిన వారు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి ప్రజలకు మంచి జరగాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని ఆ దిశగా మేము కృషి చేస్తామని తెలిపారు.

**వైసీపీ నుండి టీడీపీలోకి**

## 100 కుటుంబాలు..

**విశాలాంధ్ర–శింగనమల :** కల్లుమడి గ్రామంలో శనివారం తెలుగుదేశం, జనసేన, బీజేపీ, ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణ శ్రీ ఆధ్వర్యంలో వైసిపి నుండి టీడీపీలోకి కల్లుమడి ఓబిరెడ్డి ఆధ్వర్యంలో వంద కుటుంబాలకు బండారు శ్రావణిశ్రీ కండు వాలేసి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. బండారు శ్రావణిశ్రీ మాట్లాడుతూ టీడీపీలో చేరిన వారికి సముచిత న్యాయం కల్పిస్తామని వారికి హామీఇచ్చారు. టీడీపీ నాయకులు లాయర్ ఈశ్వర్‌రెడ్డి, జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి, గుత్తా ఆదినారాయణ, మాజీ జెడ్పిటిసి శాలిని పాల్గొన్నారు.

## టీడీపీ అభ్యర్థికి బ్రహ్మరథం



**విశాలాంధ్ర–కళ్యాణదుర్గం టౌన్ :** టీడీపీ ఉమ్మడి అభ్యర్థి అమిలి నేని సురేంద్రబాబుకి శుక్రవారం ప్రజలు బ్రహ్మరథం పట్టారు. శని వారం పట్టణంలోని 14, 15 వార్డులలో ప్రచా రం నిర్వహించారు. అనం తరం ఆయన మాట్లాడుతూ ఆదరిస్తే కళ్యాణదుర్గం నియోజక వర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. టీడీ.ఈ శ్రేణులు కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నారని భయపడేది లేదన్నారు. బెదిరింపులతో గెలవాలని చూస్తే ప్రజలే తగిన బుద్ధిచెప్తారని, దానిని దృష్టిలో ఉంచు కొని వైసీపీ నాయకులు ప్రవర్తించాలన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ వైపి రమేష్, దాడిని తీవ్రంగా టీడీపీ తీవ్రంగా ఖండిస్తున్నదన్నారు.

## నామినేషన్ వేసిన పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్

**విశాలాంధ్ర–రాప్తాడు:** వచ్చే నెల 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో రాప్తాడు నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థులుగా టీడీపీ తరపున పోటీ చేసేందుకు మాజీ మంత్రి పరిటాల సునీత, ధర్మ వరం ఇంచార్జి పరిటాల శ్రీరాంలు వేర్వేరుగా నామినేషన్లు వేశారు. ఈమేరకు శనివారం ఎన్నికల రిటర్నింగ్ అధికారి వసంతబాబుకు నామినేషన్ పత్రాలను అందజేశారు. ముందుగా రామగిరి మం డలం వెంకటాపురంలోని ఎల్లమ్మ అమ్మవారి దేవ స్థానంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం కుటుంబసభ్యులతో కలిసి పరిటాల రవీంద్ర ఘాట్ లో పూజలు నిర్వహించారు. అలాగే పరిటాల ఘాట్ దగ్గర నామినేషన్ పత్రాలపై సంతకాలు చేసి, రాప్తాడు తహశీల్దార్ కార్యాలయంలో పరి టాల సునీతతో పాటు శ్రీరామ్ ఒక్కో సెట్ నామి నేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ ఇవాళ మంచిరోజు కావడంతో నామినేషన్ దాఖలు చేశామని... ఈనెల 25న మరోసారి భారీ జన సందోహం నడుమ నామి నేషన్లు వేస్తామన్నారు. రాప్తాడులో ఈసారి భారీ మెజార్టీతో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. అదేవిధంగా రాప్తాడు మండలం గాండ్లపర్తి గ్రామా నికి చెందిన ఎ.రఘురామయ్య స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు.

## మైనార్టీల అభివృద్ధి వైసీపీతోనే..

- ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి
- వైసీపీలోకి చేరిన టీడీపీ మైనార్టీ నాయకులు జైన్, చాంద్ బాషా

**విశాలాంధ్ర బ్యూరో–అనంతపురం:** ముస్లిం మైనార్టీల అభివృద్ధి వైసీపీ పార్టీతోనే సాధ్యమని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. శనివారం నగరంలోని రెండో రోడ్ కు చెందిన టీడీపీ మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి జైన్, తెలుగు యువత ప్రధాన కార్యదర్శి చాంద్ బాషా తోపాటు పలువురు ముస్లిం మైనార్టీలు ఎమ్మెల్యే అనంత వెంక ట్రామిరెడ్డి సమక్షంలో చేరారు. వారందరికీ వైసీపీ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామి రెడ్డి మాట్లాడుతూ.. మైనార్టీలను కేవలం ఓటు బ్యాంకుగా చూస్తూ వారి వెనుక బాటుకు చంద్రబాబు కారణమయ్యారన్నారు. అందుకే చంద్రబాబు మైనార్టీ ద్రోహిగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అత్యధిక ప్రాధాన్యత నిస్తూ విద్య, ఉద్యోగ అవకాశాల్లో 4 శాతం రిజర్వేషన్ కల్పించాలని గుర్తు చేశారు. ఫీజు రియంబర్స్‌మెంట్ ద్వారా ఎంతో మంది నిరుపేద మైనార్టీల పిల్లలు ఉన్నత చదువులు అభ్యసించి నేడు ఉన్నత స్థాయి ఉద్యోగాల్లో స్థిరపడ్డారన్నారు. ఇదే తరహా లోనే మైనార్టీ లకు సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ వస్తున్నా రన్నారు. అధికారం కోసం బిజెపితో పొత్తు పెట్టుకున్న చంద్రబాబు మరోసారి మైనార్టీలను మోస గించేందుకు కుటిల రాజకీయాలు చేస్తున్నా రని మండిపడ్డారు.

## ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

**విశాలాంధ్ర–పెనుకొండ :** పెనుకొండ నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు శనివారం మాజీ ముఖ్య మంత్రి తెలుగుదేశం పార్టీ అధ్య క్షులు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు కార్యాలయంలో నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి సవితమ్మ భర్త వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి కేక్ కోసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. చంద్ర బాబు ఆరోగ్యంగా ఉండాలని, ఈ ఎన్ని కలలో తెలుగుదేశం పార్టీ విజయ ఢంకా మోగించి తిరుగులేని విజ యాన్ని సాధిస్తుందని వెంకటేశ్వర రావు తెలిపారు

## జెసి అస్మిత్ రెడ్డిని గెలిపించండి

**విశాలాంధ్ర–తాడిపత్రి:** పట్టణంలోని 36వ వార్డులో శని వారం కౌన్సిలర్ జింకా లక్ష్మీదేవి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ఎమ్మె ల్యే అభ్యర్థి జెసి అస్మిత్ రెడ్డినీ గెలిపించాలని ఇంటింటకీ తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి మహి ళకు ఉచితంగా బస్సు ప్రయాణ సౌకర్యం, సంవత్సరానికి వంట గ్యాస్ మూడు సిలిండర్లు అందిస్తామన్నారు. కుటుంబంలో చదువుకుంటున్న ముగ్గురు పిల్లలకు ఒక్కొక్కరికి సంవత్సరానికి 15 వేల చొప్పున అం దజేస్తామన్నారు. నిరుద్యోగ భృతి నెలకు రూ.3వేలు ఇస్తామన్నారు

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 21, ఏప్రిల్ 2024



# నియోజకవర్గ సమస్యలను తప్పక తీరుస్తాను..

## ఉమ్మడి అభ్యర్థి సత్య కుమార్ యాదవ్

**విశాలాంధ్ర-ధర్మవరం :** నియోజకవర్గ సమస్యలను తప్పక తీరుస్తారని ఉమ్మడి అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మండల పరిధిలోని మల్లేనిపల్లి, తుమ్మల, తిప్పేపల్లి, సుబ్బారావుపేట, నాగులూరు, గోట్లూరు, మల్కాపురం,బడనపల్లి గొల్లపల్లి గ్రామాలలో పర్యటించారు. వీరివెంట హిందూపురం పార్ల మెంటు ఉమ్మడి అభ్యర్థి బికే. పార్థసారథి, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకమ్ మధు సూదన్‌రెడ్డి, ధర్మవరం రూరల్ మండల కన్వీనర్ పోతుకుంట లక్ష్మన్న, నియోజకవర్గ తెలుగుదేశం ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్, ఉమ్మడి అభ్యర్థుల నాయకులు కార్యకర్తలు వందల సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామాలలో వీరికి మంచి స్పందన రావడం జరిగింది. అనంతరం గ్రామాలలో ఇంటిం టా తిరుగుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేసిన మోసాలను వివరిస్తూ, కరపత్రాలను పంపిణీ చేశారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి టిడిపి టిడిపి జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా సత్యకుమార్ యాదవ్ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు ఓటర్లను కోరారు. ఇప్పటికే ఐదు సంవత్సరాలు రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని, జగన్మోహన్ రెడ్డితో పాటు స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి అభివృద్ధి విషయంలో చేసింది శూన్యము అని తెలిపారు. గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలుగా ఉన్నటువంటి ఈ గ్రామాలను స్థానిక ఎమ్మెల్యే ఏ మాత్రం పట్టించుకోక పోవడం దారుణం అని తెలిపారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నిరంతరం ప్రజలకు అండగా ఉంటూ అందరికీ మేలు చేస్తానని తెలిపారు.

# సుధాకర్‌ను గెలిపిస్తే ప్రజలకు ఆమోద్యకరమైన పంచాయతీని ఏర్పాటు చేస్తాం

## సిడబ్ల్యుసి సభ్యుడు రఘువీరారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధాకర్ హామీ ఇచ్చారు

**విశాలాంధ్ర-రొళ్ల:** గతంలో రోళ్ళ గ్రామపంచాయతీ విభజన సమయంలో ఏర్పాటు చేసిన పంచాయితీని ప్రజలకు ఆమోద్యకరంగా లేదని ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కె.సుధాకర్ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే అందరికి ఆమోద్యాకరమైన పంచాయితీని ఏర్పాటు చేస్తానని ప్రస్తుత సిడబ్ల్యుసి సభ్యులు నీలకంఠాపురం డాక్టర్.రఘువీరారెడ్డి, మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కె.సుధాకర్ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని కె.గొల్లహట్టి, జి.బి హళ్లి నసేపల్లి, గుడ్డుగురికి గొట్టుగురికి, జి.ఎన్ పాళ్యం అలుపనపల్లి, రంగనపల్లి, పిల్లిగుండ్లు గ్రామాలలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రఘువీరా రెడ్డి మాట్లాడుతూ కె.గొల్లహట్టి, జి.బి హళ్లి నసేపల్లి, నసేపల్లి గొల్లహట్టి గ్రామాల ప్రజలకు తమ అవసరాలకు పంచాయతీ కేంద్రమైన హాలికుంటకు వెళ్లడానికి ఇబ్బందిగా ఉందని ప్రజలు తెలియజేయడంతో అందుకు తమకు ఆమోద్యోగకరమైన పంచాయితీని ఏర్పాటు చేస్తామని ఆ గ్రామ ప్రజలకు రఘువీరారెడ్డి హామీ ఇచ్చారు. మడకశిర నియోజకవర్గ అభివృద్ధికి గతంలో కాంగ్రెస్ పార్టీ ఎంతో కృషి చేసిందని, వైకాపా, టీడీపీలు మడకశిర అభివృద్ధిని విస్మరించాయని, వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కే.సుధాకర్‌ను గెలిపిస్తే రాష్ట్రంలోనూ కేంద్రంలోను ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా వచ్చే 50 ఏళ్లకు మడకశిర నియోజకవర్గానికి అవసరమైన మౌలిక సదుపాయాలను సమకూర్చడానికి నాకున్న పరిచ యాలతో శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు. ఆర్.అనంతపురం గ్రామ సమీపంలో సేకరించిన 1600 ఎకరాల భూమిలో పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు హంద్రీనివా కాలువ ద్వారా మడకశిర నియోజకవర్గంలోని ప్రతి 320చెరువు లకు నీరందిస్తామని అలాగే రైల్వే లైన్ పూర్తి చేస్తామని తెలిపారు. శ్రీరామిరెడ్డి తాగునీటితో ప్రతి గ్రామానికి ప్రతి ఇంటికి కొళాయి ద్వారా తాగు నీటిని అందిస్తామన్నారు. కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే రాష్ట్రానికి ప్రత్యేక హెూదా రైతు లకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని ప్రతి పేద ఇంటి మహిళలకు నెలకు 8,333/- చొప్పున నేరుగా మహిళా బ్యాంక్ ఖాతాలోకి జమ చేయడం జరుగుతుందన్నారు. నసేపల్లి గొల్లహట్టి, అలుపనపల్లి రం గనపల్లి గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో రఘు వీరారెడ్డి సమక్షంలో సిద్ధప్ప, నరసింహప్ప పుట్టరామప్ప హనుమంత రాయప్ప,పవన్ రాజేష్, శ్రీధర్, బసవరాజు దాసప్ప, చిత్తయ్య, చిక్కప్ప రమేష్ ఉన్నారు.

# మరోసారి ఆశీర్వదించండి.. మక్బూల్

**విశాలాంధ్ర-ఎన్‌పికుంట :** పేదల ప్రజలకు మంచిగా సేవలందిస్తున్న జగనన్న ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని కదిరి నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బుల్ అహ్మద్ ప్రజలను కోరాడు. శనివారం నంబుల పూలకుంట మండలంలోని మర్రి కొమ్మదిన్నె పంచాయతీ జవకుల, నల్లగుట్టపల్లి, ఎర్ర వంకల వారి పల్లి, మరికొమ్మదిన్నె, నేరేడు చెరువు హరిజనవాడ గ్రామాలలో గడపగడపకు ఎన్నికల ప్రచారాన్ని మండల కన్వీనర్ రంగారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. మంచి చేస్తున్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించడానికి ఓటర్లు సిద్ధంగా ఉన్నారని మక్బూల్ పేర్కొన్నారు. ఆత్మీయ పలకరింపులతో ఆశీర్వదిస్తున్న అవ్వతాతలతో పాటు గ్రామాలలోని ప్రజలు మా ఓటు జగనన్నకే వేస్తామని తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడి 99 శాతం హామీలను అమలు చేసిన జగనన్నకు 600 హామీలు ఇచ్చి మ్యానిఫెస్టో డిలీట్ చేసిన చంద్రబాబుకు మధ్య వ్యత్యాసం తెలుసుకొని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రతి ఒక్కరూ బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ఇంతటి ప్రజా దరణ కలిగిన జగనన్నను రెండవసారి ముఖ్యమంత్రి చేసుకుంటే ఇప్పుడు ఇచ్చిన దానికంటే రెండింతలు సంక్షేమాన్ని పేదలకు అందిస్తాడ ని వివరించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా, సింగల్ విండో అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, యువ పారిశ్రామికవేత్త బాలకృష్ణ నాయుడు,సర్పంచ్ రంగాని భారతమ్మ, జే సి ఎస్ కన్వీనర్ ఆదిరెడ్డి, ఎంపీటీసీ తిమ్మారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, షామీర్ భాషా, తిరుమల నాయుడు, గ్రామ కన్వీనర్ వెంకటేష్ పాల్గొన్నారు.

# జగన్మోహన్ రెడ్డికి తగిన బుద్ధి చెప్పాలి

**విశాలాంధ్ర-ధర్మవరం:** అంబేద్కరును దళితులను అవమానించిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి తగిన బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైనదని ఉమ్మడి అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. శనివారం పట్టణంలోని సిఎన్బి ఫంక్షన్ హాల్ లో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలు, హిందూపూర్ అనంతపూర్ పార్లమెంట్ నియోజకవర్గ సదస్సులో వారు పాల్గొన్నారు. హిందూ పురం పార్లమెంట్ అభ్యర్థి పార్థసారథి, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు మంద కృష్ణ మాదిగ హాజరయ్యారు. రాష్ట్రంలో దళితులను వేధిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో దళితులు అడుగడుగునా వేధింపులకు గురయ్యారని, ప్రభుత్వ వైఫల్యాలను ఎదిరించిన దళిత డాక్టర్ సుధాకరును పొట్టన పెట్టుకున్నారని మండిపడ్డారు. వైయస్సార్ ప్రభుత్వంలో దళితుల స్థానం ఏమిటో నిరూపించుకోవడం జరిగిందని తెలిపారు. గతంలో అంబేద్కర్ విదేశీ విద్యా దీవెనగా ఉన్న పథకానికి అంబేద్కర్ పేరు తొలగించి జగనన్న విద్యా జీవన పథకంగా మార్చి ఆ మహా నాయకునికి తీరని అవమానం చేయడం జరిగిందని తెలిపారు. దళితులందరూ బిజెపికి ఓటు వేసి ప్రభుత్వంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు సంధి రెడ్డి శ్రీనివాసులు గుడిసె దేవానంద్ పాల్గొన్నారు.

# టీడీపీలో చేరిన సందా రాఘవ

**విశాలాంధ్ర-ధర్మవరం:** పట్టణానికి చెందిన వైకాపా నాయకుడు ప్రముఖ చేనేత ప్రముఖుడు పట్టు చీరల వ్యాపారి సంధ్యా రాఘవ తెలుగుదేశం పార్టీలో చేరారు. కనేకల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ సమక్షంలో వారు పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు కండువా వేసి పార్టీలోకి ఘనంగా ఆహ్వానించారు. సంధ్యా రాఘవతో పాటు సోదరుడు రవీంద్ర పలువురు చేనేతలు చందా రవి,దాసరి నర్సి,, జింకా పురుషోత్తం, చందూలతో పాటు 100 మంది కలిసి పార్టీలో చేరారు. చేనేత మగ్గం నమూనాను చంద్రబాబు నాయుడుకి అందజేశారు. అనంతరం చంద్రబాబునాయుడు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థి సత్యకుమార్ యాదవ్ విజయానికి కృషి చేయాలని, పార్టీకి కష్టపడి పని చేస్తే తగిన ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. మాజీ మంత్రి పరిటాల సునీత పాల్గొన్నారు.

# కొనసాగుతున్న నామినేషన్ల దాఖలు

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నరసింహులు నామినేషన్ దాఖలు

**విశాలాంధ్ర-పెనుకొండ :** పేనుకొండ నియోజకవర్గనికి అఖిలభారత కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా శనివారం వాల్మీకి నరసింహులు తమ నామినేషన్ను సబ్ కలెక్టర్ కార్యాలయం నందు సబ్ కలెక్టర్ అపూర్వ భారత్ కు నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు ఆయనతోపాటుగా మిత్రులు పాల్గొన్నారు.

## వైసీపీ అభ్యర్థిగా వై.ప్రణయ్ రెడ్డి నామినేషన్ దాఖలు

**విశాలాంధ్ర-ఉరవకొండ :** ఉరవకొండ నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా వై.ప్రణయ్ రెడ్డి శనివారం నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ పత్రాలను ఉరవకొండ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ప్రణయ్ రెడ్డి తరఫున వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఏసి ఎర్రిస్వామి అందజేశారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ప్రణయ్ రెడ్డి తరపున నామినేషన్ దాఖలు చేస్తున్న ఎర్రి స్వామి

## నామినేషన్ వేసిన ఇండిపెండెంట్ అభ్యర్థి దాసరి కవిత..

**విశాలాంధ్ర-ధర్మవరం:** పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం లోని నామినేషన్ కేంద్రంలో మూడవ రోజు శనివారం నియోజకవర్గంలోని బత్తలపల్లి మండలం డి. చెర్లోపల్లి కు చెందిన దాసరి కవిత ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా వారు రిటర్నింగ్ ఆఫీసర్ వెంకట శివరామిరెడ్డికి అందజేశారు. అనంతరం రిటర్నింగ్ ఆఫీసర్ శివరామిరెడ్డి మాట్లాడుతూ ఈ నామినేషన్ ప్రక్రియ ఈనెల 25వ తేదీ వరకు ఉదయం 11:00 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ సెలవు రోజులలో నామినేషన్ స్వీకరించే బడదని తెలిపారు. నామినేషన్లు వేసేవారు నాలుగు సెట్లు వేయవచ్చునని తెలిపారు. అదేవిధంగా ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్ల అభ్యర్థులకు హెల్ప్ అండ్ డిస్క్ అనే సహాయక కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయడం జరిగిందని, నామినేషన్ విషయంలో ఏవైనా అనుమానాలు ఉంటే నివృత్తి చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. ఈనెల 26న నామినేషన్ పరిశీలన, 29వ తేదీన నామినేషన్ ఉపసంహరణ మధ్యాహ్నం మూడు గంటల వరకు ఉంటుందని తెలిపారు.

# వైసీపీ హయాంలో ప్రతి ఇంటికీ లబ్ధి

-మతతత్వ పార్టీలతో జతకట్టిన చంద్రబాబును చిత్తుచిత్తుగా ఓడించండి : మంత్రి ఉషశ్రీ చరణ్

**విశాలాంధ్ర,గోరంట్ల :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సారథ్యంలో వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రతి ఇంటికీ లబ్ధి చేకూరిందని మంత్రి, పెనుకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీ చరణ్ పేర్కొన్నారు. గోరంట్ల మండలం మరెడ్డిపల్లి, పులేరు, కొత్త బయన్నపల్లి,పెరుమాళ్ల పల్లి, నల్లనపల్లి శెట్టి చిన్నంపల్లి వెంకటరమణ పల్లి తదితర గ్రామాలలో ఆత్మీయ పలకరింపు రోడ్ షో కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే జగన్మోహన్‌రెడ్డి మళ్లీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలకు, రైతులకు పెద్దపీట వేసిన ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వమేనని,అమ్మ ఒడి జగనన్న చేయూత ఆసరా లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు అందించడం జరిగింది అన్నారు, మతతత్వ పార్టీలతో జతకట్టిన చంద్రబాబును చిత్తు చిత్తుగా ఓడించాలని, ఆయన అధికారంలోకి వస్తే కరువు తప్పదని వరుణ దేవుడు కూడా సహకరించని పరిస్థితి ఏర్పడుతుంద న్నారు. టీడీపీ చేస్తున్న లోకల్ నాన్ లోకల్ ప్రచారం నిజం చేయాలన్నారు. బాలకృష్ణ, అంబికా లక్ష్మీనారాయణ, నారా లోకేష్,చంద్ర బాబు, సురేంద్రబాబు, లాంటి వారు చాలా మంది ఉన్నారనీ, ప్రజలు కూడా ఆమె చెప్పిన విధంగా ఓడించాలన్నారు. సర్పంచ్ ప్రభాకర రావు, అశ్వర్థరెడ్డి, ప్రతాప్‌సింగ్, ఆధ్వర్యంలో గజమాలలతో సన్మానం నిర్వహించారు, కార్యక్రమంలో ఎమ్మెల్సీ మంగమ్మ, మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, ఎంపీటీసీ తాహెరాభి హైదర్ వలి, ఉప సర్పంచ్ శ్రీనివాసులు, ఎంపీపీ ప్రమీల మూర్తి, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ ఫక్రుద్దీన్, మండల కో ఆప్షన్ అబ్దుల్ జబ్బర్, నూర్ మొహమ్మద్ పాల్గొన్నారు.

# టీడీపీ కూటమికి ఓటేస్తే కరువు తెచ్చుకున్నట్లే

– వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్

**విశాలాంధ్ర-కదిరి :** చంద్రబాబు అధికారం చేపట్టినప్పుడు నిరంతరం కరువు కాటకాలతో ప్రజలు విలవిలలాడిన సంఘటనలెన్నో చూసామని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్ ఓటర్లకి తెలియజేశారు. శనివారం పట్టణంలోని 15వ వార్డు నిజాంవలి కాలనీలో కౌన్సిలర్ ఇలాహి ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. కూటమి అభ్యర్థులకు ఓటు వేస్తే కోరి కరువు తెచ్చుకున్నట్లేనని వార్డులోని ఓటర్లను హెచ్చరించారు. సీఎం జగనన్న అధికారం చేపట్టినప్పటి నుండి సంక్షేమం అందుకున్న ప్రతి ఒక్కరూ సంతోషంగా జీవిస్తుండగా రైతాంగం సైతం పాడిపంటలతో సుభిక్షంగా ఉంటూ ప్రశాంత జీవనం గడుపుతున్నారన్నారు. అదేవిధంగా మాయ మాటలు బూటకపు హామీలు ఇచ్చే చంద్రబాబుకు ఓటేస్తే కరువును ఆహ్వానించినట్లేనన్నారు. కావున ప్రతిపక్షాలు చెప్పే తప్పుడు హామీలను నమ్మి ఎవరు మోసపోవద్దని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా రాబోయే సార్వత్రిక ఎన్నికలలో మొదటి ఓటు వేయబోతున్న యువకులు నా మొదటి ఓటు జగనన్నకే అంటూ ప్రదర్శించిన ప్లకార్డులు ఆకట్టుకున్నాయి. ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా, మున్సిపల్ వైస్

# రైలు కిందపడ వ్యక్తి దుర్మరణం

**విశాలాంధ్ర-ధర్మవరం:** పట్టణంలోని డిఎల్ఆర్ కాలనీకి దగ్గరగా 55-60 సంవత్సరాల వయసుగల వి.రామాంజనేయులు సూసైడ్ లెటర్ రాసి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడని శనివారం హిందూపురం జీఆర్పి రైల్వే పోలీసులు తెలిపారు. ఈ రైల్వే పోలీసులు మాట్లాడుతూ సూసైడ్ లెటర్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగిందని, సరియైన చిరునామా లేదని తెలిపారు. ధర్మవరం మండలం బసంపల్లి రైల్వే ట్రాక్‌పై రైలు కిందపడ్డాడని, తీవ్రమైన మానసిక ఒత్తిడికి కారణం అని సూసైడ్ నోట్ రాయడం జరిగిందని తెలిపారు. మృతి చెందిన వ్యక్తి ఎరుపు రంగు కలిగి సాధారణ శరీరం తెల్లటి వెంట్రుకలు పింకు కాఫీ కలర్ ఎల్లో రంగు పూల డిజైన్ లుంగి ఆకుపచ్చ రంగు నలుపు గీతల ఫుల్ డ్రాయర్ రోజు కలర్ ఫుల్ షర్టు ధరించి ఉన్నాడని తెలిపారు. ఇతని వద్ద పేరు తప్ప అడ్రస్ తెలియదని తెలిపారు. మృతి చెందిన వ్యక్తి ధర్మవరం టౌను లేదా చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన వ్యక్తిగా భావిస్తున్నట్లు తెలిపారు. మృతి చెందిన వ్యక్తి సమాచారం తెలిసిన వారు 9441238182, 9440627641కు సమాచారాన్ని అందించాలని తెలిపారు. మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# టీడీపీ తీర్థం పుచ్చుకున్న తిమ్మమ్మ మర్రిమాను సర్పంచ్

**విశాలాంధ్ర-ఎన్‌పి కుంట:** మండల పరిధిలోని తిమ్మమ్మ మర్రిమాను వైసీపీ సర్పంచ్ విష్ణుమూర్తి శనివారం తన అనుచరులతో కలిసి కదిరి ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వైకాపాను వీడి తెలుగు దేశం పార్టీలో చేరిన వారికి కందికుంట వెంకటప్రసాద్ పసుపు కండువాలు కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్న వారందరూ పార్టీ శ్రేయస్సు కోసం పనిచేయనున్నట్లు కార్యకర్తలు వివరించారు. స్థానిక సర్పంచ్ తో పాటు మరో 15 కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగిందన్నారు. తదనంతరం తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్‌కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. అధినేత

# చంద్రబాబుతోనే రాష్ట్ర, ప్రజల అభివృద్ధి సాధ్యం...

**విశాలాంధ్ర-కొత్తచెరువు:** మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఉమ్మడి అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. కొత్త చెరువులోనే పెనుగొండ రోడ్డులో ఉన్న కుమ్మరి కాలనీ వేణుగోపాల్ కాలనీ కొండ కింద కాలనీలలో ఆమె శనివారం ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. అంతకుముందు టీడీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన సందర్భంగా కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. యువత ,మహిళలు వృద్ధులను ఆప్యాయంగా పలకరిస్తూ టీడీపీ మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. ఈ కాలనీలో తాము అధికారంలో ఉన్నప్పుడు ఇల్లు లేని పేదలకు స్థలాలిచ్చి ఇల్లు కట్టించామని అయితే ఈ వైసిపి ప్రభుత్వం ఈ కాలనీలో మౌలిక వసతులు కూడా కల్పించలేదన్నారు. ఎక్కడ చూసినా డ్రైనేజీ రోడ్లన్నీ గుంతలుగా ఉన్నాయని తాము గెలవగానే ఈ కాలనీ అన్నివిధాలా అభి వృద్ధి పరుస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ఎస్ శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ వాణి, మండల కన్వీనర్ రామకృష్ణ, టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, మాజీ జెడ్పిటిసి లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ మాణిక్యం బాబా, శివ, టిడిపి నాయకులు కాంట్రాక్టర్ లక్ష్మీనారాయణ, రఘుపతి, ఆది, కిరణ్, రాహుల్, వంశీ కిషోర్, వై వి మురళి, చికెన్ సెంటర్ వెంకటేష్, బోయ రాజు, పెద్దన్న, పాల్గొన్నారు.

# టీడీపీలో చేరిన తిమ్మమ్మ మర్రిమాను సర్పంచ్

**విశాలాంధ్ర-ఎన్ పి కుంట:** తిమ్మమ్మ మర్రిమాను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ విష్ణుమూర్తి శనివారం తన అనుచరులతో కలిసి కదిరి ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి కందికుంట వెంకటప్రసాద్ పసుపు కండువాలు కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. స్థానిక సర్పంచ్ తో పాటు మరో 15 కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగిందన్నారు. అనంతరం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. కార్యక్రమంలో తెదేపా మండల కన్వీనర్ చంద్ర శేఖర్ నాయుడు, మాజీ ఎంపీపీ శ్రీనివాసులు, మాజీ ఎంపీటీసీ వెంకటనారాయణ, సర్పంచ్ విష్ణుమూర్తి, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కళాశాల దశ జీవితంలో కీలకమైనది

**విశాలాంధ్ర-ధర్మవరం :** ప్రతి విద్యార్థికి కళాశాల దశ




జీవితములో ఎంతో కీలకమైనదని ప్రిన్సిపాల్ కే. ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని కేహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల దినోత్సవ కార్యక్రమం ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రిన్సిపాల్ విద్యార్థుల ను ఉద్దేశించి మాట్లాడుతు ఈ కళాశాలలో చదువుకున్న విద్యార్థులు గొప్ప స్థాయిలో స్థిరపడ్డారు అని పేర్కొంటూ, ప్రతి విద్యార్థి జీవితంలో కళాశాల దశ కీలకమైనది" ఆ దశలోనే విద్యార్థి బాధ్యతాయుతంగా తీర్చిదిద్దబడుతాడు అన్నారు. సమాజంలో భాగస్వామిగా మారడం ఈ సందర్భంలోనే జరుగుతుంది, కాబట్టి విద్యార్థులు తమ జీవితాలను స్ఫూర్తిదాయకంగా తీర్చిదిద్దుకొని, కళాశాలకు గౌరవం తెచ్చి పెట్టాలని ఆశాభావం వ్యక్తం చేసారు. విద్యార్థులు ఇష్టంగా చదివి, మంచి ఫలితాలు పొందాలనిన్నారు. విద్యార్థులు సరస్వతి దేవి చిత్రపటా నికి పూలమాల వేసి సీనియర్ విద్యార్థులకు, జూనియర్ విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు. తమ జ్ఞాపకాలను గుర్తు చేసుకొని, వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టు కున్నాయి. కార్యక్రమంలో డా.ఎస్. షమీ ఉల్లా, డా.బి.గోపాల్ నాయక్, వి.హైమవతి, ఎ.కిరణ్ కుమార్, యం. భువనేశ్వరి యం.వెంకటలక్ష్మి, యం.పుష్పవతి. వై.తాహీర్ .యం.సరస్వతి, బి. ఆనంద్, ఏ.సౌజన్య లక్ష్మీ, బి.గంగా తదితర అధ్యాపక, అధ్యాపకే తర బృందం పాల్గొన్నారు.

# వైసీపీ నుంచి బీజేపీలోకి చేరిక

**విశాలాంధ్ర-పుట్టపర్తి:** భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో శనివారం శ్రీ సత్య జిల్లా అధ్యక్షుడు జిఎం శేఖర్ ఆధ్వర్యంలో వైసిపి నుంచి పెనుకొండకు చెందిన నాయకులు బీజేపీలోకి చేరారు కండువా వేసుకున్న వారిలో జయరామ్ యాదవ్ మైలారప్ప యాదవ్ ఉన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి జిల్లా కార్యదర్శి ఏనుముల రామకృష్ణ అంగడి రామాంజనేయులు బొట్టు శ్రీనివాసులు , హనుమంతు యాదవ్, హరికృష్ణ గౌడ్, కొండమ రాజు, పుట్టపర్తి పట్టణ అధ్యక్షుడు రామాంజనేయులు, సోషల్ మీడియా ఇన్చార్జి జ్యోతి ప్రసాద్ పాల్గొన్నారు.

# టీడీపీలోకి 40 కుటుంబాలు చేరిక

**విశాలాంధ్ర-పెనుకొండ:** పెనుకొండ నియోజకవర్గం కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం గోరంట్ల మండలం పులేరు పంచాయతీ టీడీపీ నాయకులు నరేష్ ఆధ్వర్యంలో 14 కుటుంబాలు వైసీపీ పార్టీ వీడి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి చేరారు. అలాగే రొద్దం మండలం కలిపి పంచాయతీ నుండి టీడీపీ యువనాయకులు అరుణ్ రెడ్డి ఆధ్వర్యంలో 25 కుటుంబాలు, పరిగి మండలం బిందునగర్ నుండి వైసీపీ పార్టీ వీడి రామాంజనేయులు తెలుగుదేశం పార్టీలోకి చేరారు. పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ కండువా కప్పి ఆహ్వానించారు.

# పోలింగ్ బూత్‌లు పరిశీలించిన డీఎస్పీ

**విశాలాంధ్ర-ఎన్‌పికుంట:** వెలిచెలమల, గౌకనపల్లి, తూర్పు నడిమిపల్లి, మర్రికొమ్మదిన్నె గ్రామాల్లోని పోలింగ్ బూత్‌లను శనివారం కదిరి డీఎస్పీ ఎం.శ్రీలత పరిశీలించారు. సార్వత్రిక ఎన్నికలను పురస్కరించుకొని గ్రామాల్లోని పోలింగ్ బూత్‌ల వద్ద ఏర్పాట్లు ఎలా ఉన్నాయి అనే వాటిపై పరిశీలించారు. ఎన్నికల సమయంలో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేసుకునేందుకై ముందస్తుగా పరిశీలిస్తున్నట్లు డీఎస్పీ వివరించారు. ఎస్ఐ శ్రీధర్ ఉన్నారు.

# వాహన తనిఖీల్లో నగదు స్వాధీనం

**విశాలాంధ్ర-ధర్మవరం:** ఎన్నికల నిబంధనల మేరకు పట్టణంలోని పలుచోట్ల వాహన తనిఖీలను వన్టౌన్ పోలీసులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వన్టౌన్ సిఐ తో పాటు డిఎస్పి శ్రీనివాస్, కానిస్టేబుల్ ఓబుల నరసింహులు, వన్నూరప్ప కలిసి ఎర్రగుంట వై జంక్షన్ వద్ద వాహనాలను తనిఖీ చేశారు. ధర్మవరం మండలం ఓబుల నాయన పల్లి గ్రామానికి చెందిన అమర ఆదిశేషయ్య వద్ద నగదుకు సంబంధించిన ఎటువంటి బిల్స్ లేనందున రూ.96,910లను సీజ్ చేసి, స్వాధీనం చేసుకున్నామని వన్‌టౌన్ సిఐ తెలిపారు. అనంతరం సిఐ మాట్లాడుతూ ఎవరైనా ఓటర్లకు డబ్బులు కానీ, మద్యం కానీ, ఏదైనా వస్తువుల రూపంలో గానీ పంపిణీ చేయు వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అటువంటి సమాచారం ఎవరికైనా తెలిస్తే వెంటనే పోలీసులకు సెల్ నెంబర్ 9440796831 కు సమాచారం అందించాలని తెలిపారు. సమాచారం అందించిన వారి పేరును గోప్యంగా ఉంచుతామని చెప్పారు.

# ముగిసిన అగ్నిమాపక వారోత్సవాలు...

**విశాలాంధ్ర-ధర్మవరం:** అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా వారం రోజుల నుంచి ప్రజలందరికీ ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించడం జరిగిందని, ఇందుకు సహకరించిన వారందరికీ కూడా ప్రత్యేక కృతజ్ఞతలను ఫైర్ ఆఫీసర్ రాజు తెలిపారు. శనివారం చివరి రోజు పట్టణంలోని ఎర్రగుంటలో గల జిటిఆర్ హెచ్ పి గ్యాస్ ఏజెన్సీ నందు పనిచేస్తున్న సిబ్బందికి యాజమాన్యానికి, అగ్ని ప్రమాదాల గూర్చి, వాటిలోని రకాల గూర్చి, తీసుకోవలసిన జాగ్రత్తలు గూర్చి మాక్ డ్రిల్ ద్వారా చూపించడం జరిగిందని తెలిపారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు వాటిని ఆర్పే పద్ధతులు కూడా తెలపడం జరిగిందన్నారు. అనంతరం అగ్ని ప్రమాదాల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు, పాటించవలసిన విధి విధానాలను తెలిపే కరపత్రాలను బ్రోచర్లను కూడా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం వేసవి కాలం ఉన్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉంటూ, ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు వహించాలని తెలిపారు. అదేవిధంగా వ్యాపారులు, ఇతర వాణిజ్య సంస్థలు విద్యుత్ వినియోగంలో తగిన జాగ్రత్తలను తీసుకుంటూ, రాత్రిపూట దుకాణంలో ఉండే విద్యుత్తును ఆఫ్ చేసి తాళాలు వేసుకొని వెళ్లాలని ప్రతిఒక్కరూ అగ్నిమాపక పరికరాలను తప్పనిసరిగా ఉంచుకోవాలని, తద్వారా ప్రమాదాలను నివారించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్.పీ గ్యాస్ యాజమాన్యం, సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 21, ఏప్రిల్ 2024

## కర్ణాటక మద్యం స్వాధీనం నిందితులు అరెస్ట్

**విశాలాంధ్ర–కొత్తచెరువు:** మండల పరిధిలోని కోడపగానిపల్లి వద్ద శనివారం మధ్యాహ్నం సీఐ రాజా రమేష్ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా అక్రమంగా మద్యాన్ని తరలిస్తున్న ఇద్దరు నిందితులను అరెస్టు చేసి మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్టు పుట్టపర్తి డిఎస్పి వాసుదేవన్ తెలిపారు. బుక్కపట్నం మండలం లింగప్ప గారి పల్లి గ్రామానికి వి. చంద్రశేఖర్, బళ్లారి శివయ్య కర్ణాటక నుండి మోటార్ బైకులు 11 బాక్సుల 90 ఎం.ఎల్ టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకుందామన్నారు. ఎక్స్చేంజ్ కేసులు కూడా ఉన్నాయన్నారు. విలాసాలకు అలవాటు పడి చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు అన్నారు. అక్రమంగా మద్యాన్ని తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సిఐ రాజా రమేష్‌ని పోలీసులని అభినందించారు. మద్యం బాక్సులతో పాటు నిందితులను కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరుస్తామన్నారు.

# ఘనంగా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు

**విశాలాంధ్ర–శింగనమల:** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు 74వ జన్మదిన వేడుకలు శింగనమల మండలం గుమ్మేపల్లి గ్రామంలో తెలుగుదేశం, జనసేన,బిజెపి, ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణి శ్రీ ఆధ్వర్యంలో నారా చంద్రబాబునాయుడు 74వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిం చారు,జన్మదిన వేడుకలకు గుమ్మేపల్లికి వచ్చిన ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణి శ్రీ కి జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి సర్పంచు దేగల లలితమ్మ గుమ్మేపల్లి గ్రామ ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో ఘనంగా స్వాగతం పలికారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దైవ సమానులు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు గుమ్మేపల్లి గ్రామంలో జరుపుకోవడం చాలా సంతోషకర దగ్గ విషయమన్నారు, గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా తన వంతు కృషి చేస్తానని, తెలుగుదేశం, జనసేన, బిజెపి, ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా బండారు శ్రావణ శ్రీ అనే నన్ను ఎంపీ అభ్యర్థిగా అంబికా లక్ష్మీనారాయణ సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం నాయకులు ఈశ్వర్ రెడ్డి, కన్వీనర్ గుత్తా ఆదినారాయణ, గోరంట్ల మారుతీ నాయుడు,మాజీ జెడ్పిటిసిలు శాలిని, విశాలాక్షి, జిలాన్ సాబ్,మాజీఎంపీపీ లక్ష్మీ దేవమ్మ, మాజీ కన్వీనర్లు చితంబరిదొర, రాఘవరెడ్డి దేగల శ్రీనివాసులు, జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి బేళ్ల సుదర్శన్, తోట రమేష్, గొంగటి ఓబుళపతి దేగల లక్షమయ్య, ఓబయ్య మల్లికార్జున, మాజీ సర్పంచ్ నారాయణ స్వామి, శివయ్య అట్టే శ్రీనివాస్, ఓబిలేసు,గండే క్రిష్ణమూర్తి, జి సి బాబు,గుర్రం లక్ష్మీనారాయణ, కొట్టాల సురేష్, సర్పంచులు రాజు, గాండ్ల రమేష్, ఉల్లికల్లు ఎంపీటీసీ రఘునాథ్ రెడ్డి, జనసేన కన్వీనర్ ఓబులేసు, బిజెపి కన్వీనర్ ఓబిరెడ్డి, బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా కన్వీనర్ సాకే శివశంకర్, జనసేన నాయకులు దివాకర్, దాది కృష్ణారెడ్డి, బయన్న పెద్ద నాగ ముని కొయ్యగూర పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిమాపక ముగింపు వారోత్సవాలు

**విశాలాంధ్ర–అనంతపురం వైద్యం:** అగ్ని మాపక వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి ఏ డి ఎఫ్ ఓ కె.పి లింగమయ్య అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా జిల్లా అగ్నిమాపక అధికారి వి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి డిప్యూటీ ఆర్ ఎం ఓ డాక్టర్ హేమలత పాల్గొన్నారు. శనివారం జిల్లా అగ్నిమాపక కేంద్రంలో అగ్నిమాపక వారోత్సవాల ముగింపు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అగ్నిమాపక అధికారి మాట్లాడుతూ... ఫైర్ సర్వీస్ డైరెక్టర్ జనరల్ పి. వి. సునీల్ కుమార్ ఐ పి ఎస్ ఆ దేశాలనుసారం జిల్లా అగ్నిమాప కేంద్రంలో అగ్నిమాపక నియంత్రణ చేయడానికి అవసరమైన పరికరాలను ప్రదర్శనలో పెట్టడం జరిగిందన్నారు. 14వ తేదీ నుంచి ఈరోజు వరకు వారం రోజులపాటు వివిధ ప్రాంతాలలో అగ్నిమాపక నివారణ ఏ విధంగా నియంత్రించాలో డెమో ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తూ కరపత్రాలు అందజేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా వివిధ పాఠశాలల్లో ఉన్న విద్యార్థులకు అగ్నిమాపక నియంత్రణపై వ్యాస రచన పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రభుత్వ స్వరూజన ఆస్పత్రి డి ఆర్ ఎం ఓ మాట్లాడుతూ... అగ్ని ప్రమాదం జరిగినప్పుడు దానిని నియంత్రించడానికి వారం రోజులపాటు అవగాహన కార్యక్రమాల్లో ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి అన్నారు. పోటీలో పాల్గొన్న విద్యార్థులకు అతిథుల ద్వారా ప్రశంసా పత్రాలను అందజేశారు. ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు అగ్నిమాపక నివారణ పరికరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులు, అగ్నిమాపక సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీవారి పల్లకి ఉత్సవం

**విశాలాంధ్ర–ఉరవకొండ:** ఉరవకొండ మండలం పెన్నాహెరాబిలం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీవారి పల్లకి ఉత్సవం కార్యక్రమం శనివారం సాయంత్రం వైభవంగా జరిగింది. శ్రీదేవి, భూదేవి సమేత నరసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభయమానంగా తీర్చిదిద్దిన పల్లకిలో కొలవ దీర్చి ఆలయము చుట్టూ ప్రదక్షణ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించు కున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో విజయ్ కుమార్, అర్చకులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## టీడీపీ కార్యకర్త మృతికి నివాళి...

**విశాలాంధ్ర–పెనుకొండ :** మండల పరిధిలోని అమ్మవారు పల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త హరిజన ఓబులేసు(60)చనిపోగా వారి ఇంటికి వెళ్లి భౌతికాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసినారు. టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి....

**విశాలాంధ్ర–బొమ్మనహాల్:** వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య అధికారులు శ్రీలక్ష్మి ప్రజలకు సూచించారు. శని వారం మండలంలోని ఉద్దేహళ్ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రంలో వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో వేసవి కాలంలో వడదెబ్బ వలన కలుగు అనర్తాలపై ర్యాలీ ద్వారా ప్రజలకు ఆరోగ్య అవగాహన చేయడం జరిగింది. తెల్లటి కాటన్ దుస్తులను ధరించాలని, నీళ్ళు, మజ్జిగ, నిమ్మ రసం, ఓఆర్ఎస్ ఎక్కువగా తాగాలని, సీతలపానీ యాలు తాగరాధని, ఎండలో ఎక్కువసేపు ఉండరాదని, వాంతులు, విరేచనాలు, మగతగా ఉండడం, తలనొప్పి లాంటి లక్షణాలు ఉంటాయని, వడదెబ్బకు గురైన వ్యక్తిని నీడలో ఉంచి,గాలి తగిలేలా చేయాలని, ఆసుపత్రికి తరలించాలని, తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, జైనాబి, నాగమణి, ఆరోగ్య కార్యకర్త గోవర్ధన్, ఆశా వర్కర్లు, లక్ష్మి పాల్గొన్నారు.

## గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరైన బొంబాయి, కాసా ...

**విశాలాంధ్ర–యాడికి:** నిట్టూరు గ్రామంలో నిట్టూరు జయకృష్ణ నూతన గృహ ప్రవేశనికి ప్రత్యేక ఆహ్వానం మేరకు వైసిపి మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, ఉపసర్పంచ్ కాసా చంద్ర మోహన్ హాజరయ్యారు. నిట్టూరు జయకృష్ణ, కుటుంబ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు అవుకు నాగ రాజు, మండల ప్రధాన కార్యదర్శి కోట చౌదరి, చిట్టెం రెడ్డి బాల రెడ్డి, సానిక చంద్రశేఖర్ రెడ్డి, పొంతల కిట్టయ్య, నాగప్రసాద పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు...

**విశాలాంధ్ర–యాడికి:** మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో క్లాస్ వన్ కాంట్రాక్టర్ చవ్వా గోపాల్ రెడ్డి, మండల కన్వీనర్ రుద్రమ నాయుడు ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా శనివారం నిర్వహించారు. చవ్వా గోపాల్ రెడ్డి, మండల కన్వీనర్ రుద్రమ నాయుడు, కేక్ కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు పంచిపెట్టారు. కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ వెలిగండ్ల ఆదినారాయణ, మాజీ ఎంపీపీ వేలూరి రంగయ్య, మాజీ ఎంపీటీసీ దడియాల ఆది,జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు గండికోట లక్ష్మణ్, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు మధురాజ్, తెలుగు యువత ఉపాధ్యక్షుడు తాంద్ర విక్రమ్, మైనార్టీ విభాగం మస్తాన్, సెల్ పాయింట్ చాంద్ భాషా, కరెంట్ రహమతుల్లా, హాజీ మస్తాన్, హాజీ పీరా, మాయ కుంట్ల నారాయణస్వామి, ఐ టీడీపీ అధ్యక్షుడు నరసింహ చౌదరి పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలే వైసీపీని గెలిపిస్తాయి

**విశాలాంధ్ర–కొత్తచెరువు:** వైసిపి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలే తిరిగి ఎన్నికలలో ప్రజలు ఓట్లు వేసి గెలిపించడం తధ్దేమని ఎమ్మెల్యే బామ్మర్ది రాఘవరెడ్డి తెలిపారు. మండల పరిధిలోని తిరుమల దేవరపల్లి .కనిశెట్టిపల్లి. మైలేపల్లి. గ్రామాలలో శనివారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటా తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేశామని, సచివాలయం ద్వారా గ్రామాల్లోనే మెరుగైన సేవలు అందించామని, కావున రాబోయే ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ జగన్మోహన్ రెడ్డి ,సింగల్ విండ్ అధ్యక్షులు రఘునాథరెడ్డి, ఎంపీపీ భర్త రెడ్డప్ప రెడ్డి, సర్పంచ్ కేశవరెడ్డి, మాజీ సర్పంచ్ రామచంద్ర, వైసీపీ నాయకులు వాల్మీకి శంకర్, అంగడి సత్తి, పూజారి పెద్దన్న, పెయింటర్ కేశవ పాల్గొన్నారు.

## జెడ్పీటీసీ శ్రీరాములు వైకుంఠ సమారాధనలో పాల్గొన్న ప్రముఖులు

**విశాలాంధ్ర–పెనుకొండ :** మండల పరిధిలోని గుట్టూరు గ్రామంలో శనివారం పేను కొండ జడ్పిటిసి శ్రీరాములు ఈనెల 8వ తేదీన గుండె పోటుతో ఆకస్మికంగా మృతి చెందారు ఆయన యొక్క దశ దినకర్మలు, వైకుంఠ సమారాధన కార్యక్రమాన్ని కుటుంబ సభ్యులు నిర్వహించారు ఈ కార్యక్రమానికి రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్, మరియు అనంతపురం జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ, వైఎస్ఆర్సిపి హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి శాంతమ్మ, ఎమ్మెల్సీ మంగమ్మ, హిందూపురం మున్సిపల్ చైర్ పర్సన్ ఇంద్రజ, ఎంపీపీలు గీత రామ్మోహన్ రెడ్డి, వెంకటరత్నం, వైసీపీ రాష్ట్ర లీగల్ సెల్ జాయింట్ సెక్రెటరీ నాగరాజు,ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి శ్రీరాములు భార్య నాగరత్నమ్మ కుమారుడు నాగరాజును కుటుంబ సభ్యులను ఓదార్చి వైఎస్ఆర్సిపి పార్టీ మీ కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు ఆయన బంధుమిత్రులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ నిర్మూలన, మహిళలకు భద్రత తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం

### టీడీపీ పెనుగొండ నియోజకవర్గ అభ్యర్థి సబితమ్మ

**విశాలాంధ్ర–పరిగి:** మండల కేంద్రంలోని ఇండియన్ డిజైన్ గార్మెంట్స్ పరిశ్రమ వద్ద ఉపాధి పొందుతున్న మహిళలతో నిర్వహించిన సమావేశంలో పెనుగొండ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళా సాధికారకత, సంక్షేమం కేవలం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని, మన ప్రాంతం మరింత పారిశ్రామికంగా అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని ఆమె పేర్కొన్నారు. మహిళలకు మరింత ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో 2016 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ గార్మెంట్స్ ను స్థాపించారని, అభివృద్ధికి నిదర్శనం చంద్రబాబు నాయుడు అయితే అవినీతికి చిరునామా జగన్మోహన్ రెడ్డి అని తీవ్రంగా విమర్శించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ పథకాలు ప్రవేశపెడుతున్నామని అందులో భాగంగా మహిళలకు పెద్దపీట వేశామని తెలిపారు. త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలంతా తమ ఓటుతో అవినీతి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ఇంటికి సాగనంపాలని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.

## చంద్రబాబుతోనే రాష్ట్రం అభివృద్ధి

### విశ్రాంతి ఐఏఎస్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ

**విశాలాంధ్ర–ఉరవకొండ:** ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో కూడా అభివృద్ధి సాధించాలంటే అది ఒక్క చంద్రబాబుతోనే సాధ్యమని విశ్రాంతి ఐఏఎస్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం ఉరవకొండ పట్టణంలో సత్యం కళ్యాణమండపంలో తటస్థులతో ఆయన ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికలలో ఈ రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేసే పార్టీని నాయకున్ని ఎన్నుకోవలసిన అవసరం ప్రజలపై ఉందన్నారు. విజ్ఞులైన ప్రజలందరూ కూడా ఆలోచించి ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న నిరంకుశ పాలనను కూకటి వేళ్లతో పెకలిం చాల్సిన అవసరం ఉందన్నారు. గడచిన ఐదు సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో ప్రజాస్వామ్యం కనుమరుగైందన్నారు రాజ్యాంగ వ్యవస్థలని నిర్వీర్యం అయ్యాయన్నారు. విడిపోయిన రాష్ట్రాన్ని ఎవరైతే అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తారో అలాంటి పార్టీని నాయకులని ప్రజలు ఎన్నుకోవాలి అన్నారు. అది ఒక్క తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమన్నారు.

## నేడు 6 వ తరగతి ప్రవేశానికి పరీక్ష

**విశాలాంధ్ర–అగళి :** స్థానిక ఆదర్శ పాఠశాలల్లో ఆరవ తరగతి ప్రవేశానికి ఆదివారం ఉదయం 10 నుంచి 12 గంటలవరకు పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ జాఫర్ తెలిపారు. పాఠశాలలో ప్రవేశానికి 100 సీట్లకు గాను113 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారన్నారు. హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకొని వారు ఆదర్శ పాఠశాలలోనే హాల్ టికెట్లు పొందవచ్చన్నారు. డిపార్టుమెంటు ఆఫీసర్‌గా ఎంఈఓ-2 చంద్రశేఖర్ నియమితులయ్యారు. చీఫ్ సూపరింటెండెంట్‌గా ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ కొనసాగనున్నారు.

## రెండు ఆవులు మృతి

### - 90 వేలు నష్టం

**విశాలాంధ్ర–గుడిబండ:** గుడిబండ మండల పరిధిలోని మోరుబాగిలు గ్రామంలో రెండు ఆవులు మృతి చెందాయి. గ్రామానికి చెందిన ఈరన్న అనే రైతుకు చెందిన రెండు ఆవులు వడదెబ్బకు మృతి చెందాయని దాదాపు 90 వేల రూపాయలు నష్టం వాటిల్లిందని తమను ప్రభుత్వమే ఆదుకోవాలని కోరారు.

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కుంటిమద్ది రమేష్

**విశాలాంధ్ర–రాప్తాడు:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రామగిరి మండలం కుంటిమద్ది గ్రామానికి చెందిన కుంటిమద్ది రమేష్‌ను శనివారం నియమించారు. ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి చొరవతో ఈ నియామకం జరిగింది. కుంటిమద్ది రమేష్ కి యువజన విభాగం రాష్ట్ర కమిటీలో చోటు కల్పించడం పట్ల వైసీపీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

### కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న తెలుగు తమ్ముళ్లు..

**విశాలాంధ్ర:–ఓ.డి చెరువు రూరల్ :** మండల పరిధిలోని కొం దకమర్ల గ్రామం లో శనివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను ఘనంగా టీడీపీ శ్రేణులు జరుపుకున్నారు. హిందూపురం పార్ల మెంటు సోషల్ మీడియా రైతు కోఆర్డినేటర్ డాక్టర్ జాకీర్ అహమ్మద్ ఆధ్వర్యంలో చంద్రబాబు పుట్టిన రోజు వేడుకలను నిర్వహించారు. టిడిపి కార్యాలయంలో పది కేజీల కేకును కట్ చేసి మిఠాయిలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా జాకీర్ మాట్లాడుతూ రాష్ట్రం గాడిలో పడాలంటే చంద్రబాబు సారధ్యమే ఏకైకశరణ్య మార్గమన్నారు. జాబు రావాలంటే బాబు రావాలని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్లు వంటి సూపర్ సిక్స్ పథకాలతో రాష్ట్ర భవిష్యత్తు బంగారు బాటలుగా రూపుదిద్దు కుంటుందన్నారు. అనంతరం మహిళలకు, చిన్న పిల్లలకు, రైతులకు కేకును మిఠాయి లను పంచి సంబరాలను జరుపుకున్నారు. కార్యక్రమంలో ఎస్‌సి, సెల్ టీడీపీ జిల్లా అధ్యక్షుడు బడిసెం రమాంజి, మాజీ సర్పంచ్ పొగాకు షఫీ, ఇర్షాద్, నాయన కోట అంజి, మైకు రమణ, ఐటిడిపి శానవాజ్ పాల్గొన్నారు.

## ఇంటింటికీ టీడీపీ విస్తృత ప్రచారం

**విశాలాంధ్ర–యాడికి:** మండల కేంద్రంలోని వడ్డే వీధి, లాలాల వీధి, కమ్మ వీధులలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఇంటింటికి కరపత్రాలు పంచుతూ తెలుగుదేశం పార్టీ ప్రకటించిన పథకాలను ఓటర్లకు అర్థం అయ్యే విధంగా నాయకులు, కార్యకర్తలు ,మహిళా విభాగం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ సైకిల్ గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లాస్ వన్ కాంట్రాక్టర్ చవ్వా గోపాల్ రెడ్డి, మండల కన్వీనర్ రుద్రమ నాయుడు, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, టౌన్ ప్రెసిడెంట్ వెలిగండ్ల ఆదినారాయణ, బీసీ సెల్ అధ్యక్షుడు తిరంపురం నీలకంఠ, ఉపాధ్యక్షుడు వెంకటేష్, మాజీ ఎంపిటిసి దడియాల ఆది, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడుగండికోట లక్ష్మణ్, బీసీ సెల్ ఉపాధ్యక్షుడు మధురాజ్, తెలుగు యువత ఉపాధ్యక్షుడు తాంద్ర విక్రమ్, మైనార్టీ అధ్యక్షుడు సుబహాన్, సెల్ పాయింట్ చాంద్ భాషా, మస్తాన్ ,కరెంటు రహమతుల్లా, హాజీ మస్తాన్, హాజీ పీరా, ఫిరోజ్ బాషా, మాయకుంట్ల నారాయణస్వామి, ఐటీడీపీ అధ్యక్షుడు నరసింహ చౌదరి, చంద్రశేఖర్ రెడ్డి, రామచంద్ర, రూపు నేని శేఖర్, పెయింటర్ విజయ్, గన్నే రమేష్, అలవకొండా చందు, కోడూరు నీలకంఠారెడ్డి,పూల తోటరవి, పూలతోట చంద్ర, పత్తి కొండ బాలు, మహిళా విభాగం పత్తికొండ అరుణ, బట్ట అనిత, నిట్టూరు సర్పంచ్ ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

## అక్రమ మద్యం స్వాధీనం

### - వ్యక్తి అరెస్ట్

**విశాలాంధ్ర–శింగనమల:** మండల పరిధిలోని ఆకులేడు గ్రామానికి చెందిన కే వెంకటరమణ(53), తండ్రి పెద్ద పెద్దన్న అను వ్యక్తి మద్యం అమ్ముతున్నారనే సమాచారం తెలుసుకొని ఆకులేడు గ్రామంలో మద్యం అమ్ముతున్న వ్యక్తి ఇంటి వద్దకు ఎస్సై చంద్ర శేఖర్ సిబ్బందితో వెళ్లి అతని వద్ద 12మధ్యం (180 మిల్లి ) బాటిళ్లను సీజ్ చేసి అక్రమంగా మద్యం అమ్ముతున్న కే వెంకట రమణ, పై కేసు నమోదు చేసి మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకు న్నామని, శింగనమల ఎస్.ఐ. చంద్ర శేఖర్ తెలిపారు. ఈ కార్యక్ర మంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జన హృదయాల్లో జగనన్నకు సుస్థిర స్థానం

- రోజురోజుకూ పెరుగుతున్న ప్రజాదరణ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు వీరాంజనేయులు, శంకర్ నారాయణ
- టీడీపీ మాయమాటలు నమ్మవద్దు
-వైసీపీతోనే సంక్షేమాభివృద్ధి

**విశాలాంధ్ర–శింగనమల:** అందరికీ మంచి చేసే జగనన్నకు ప్రజల గుండెల్లో ప్రత్యేక స్థానం ఉందని శింగనమల వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం. వీరాంజనేయులు, అనంతపురం ఎంపీ అభ్యర్థి ఎం. శంకర్ నారాయణలు అన్నారు. శింగనమల మండలం చిన్నమట్లగొంది, పెద్ద మట్లగొంది, ఈస్ట్.నరసాపురం, సోదనపల్లి,గ్రామాలలో మన ఊరికి మన వీరా కార్యక్రమంలో భాగంగా గడపగడపకు వైయస్సార్ ఎన్నికల ప్రచారాన్ని పార్టీ శ్రేణులు, రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబ శివారెడ్డిలతో కలసి వీరాంజనేయులు, శంకర్ నారాయణలు చేపట్టారు. ఆయా గ్రామాల ప్రజలు, పార్టీ శ్రేణులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అడుగడు గునా ఘనంగా స్వాగతం పలికారు. ఇంటింటికీ వెళ్లి జగనన్న చేసిన మంచిని వివరించారు. రానున్న ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తమను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. సీఎం జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ఎన్నో విప్లవాత్మక సంస్కరణలు చేపట్టి చరిత్రలో నిలిచిపోయేలా పాలన అందించారన్నారు. అటువంటి గొప్ప పాలనలో తాము కూడా భాగస్వామ్యం అయినందుకు ఎంతో గర్వంగా ఉందన్నారు. వైఎస్ఆర్సిపి తోనే సంక్షేమం అభివృద్ధి సాధ్యమన్నారు. టిడిపి ఐదేళ్ల పాలనలో పేదలకు సంక్షేమాన్ని దూరం చేసిందన్నారు. జన్మభూమి కమిటీల పేరుతో విధ్వంస పాలన సాగించారన్నారు. కూటమి పేరుతో ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తోందని దుయ్యబట్టారు. ఈ మోసాలను ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. జగన్మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా చేస్తే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతుం దన్నారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులైన తమను "ఫ్యాన్" గుర్తుకు ఓటు వేసి మెజారిటీ తో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.